# రిటైర్‌మెంట్

కె.వి.వి. సత్యనారాయణ రాజు

అప్పటికే తను పెట్టిన శెలవు కరిగిపోవడంతో పెళ్ళైన తరువాత హనీమూన్‌కుగాక బార్య అనుపమతో సహా తనుద్యోగంచేసే ఊరికి ప్రయాణమయ్యాడు శ్రీకాంత్

చేసేది మూడో తరగతి ఉద్యోగమైనా ఒకటో తరగతి ఉద్యోగిలా ప్రవర్తించడం - ఉద్యోగంలో చేరినప్పట్నుంచీ అతణ్ణి పట్టి పీడిస్తున్న అలవాటు. ఆఫీస్‌లోనే కాకుండా ఇంటా బయటా కూడా తన దర్పాన్ని నిత్యమూ చాటుకుంటూ తృప్తిపడడం అతడి బలహీనత ఎదుటివాడు తొడుక్కున్న విమల్ సూటు ఖరీదులో మాత్రమే గొప్పదనీ తనవంటిమీదుండే ఖద్దరు బట్టలు సౌకర్యం దృష్ట్యా వెలకట్టలేనివని తరచూ ఎదుటివారిని నమ్మించడానికి కృషి చేస్తుండడం అతడి కాలక్షేపాల్లో ఒకటి మాత్రమే!

వందసార్లకు తక్కువ గాకుండా పెళ్ళిచూపుల్లో నటించి ఆ అనుబవంతో తన కెంత దర పలుకుతుందో ఒక నిర్ణయాని కొచ్చాక ముప్ఫైసార్లు రాయబారాలు జరిపి ఈధరకు ఒప్పుకోకపోతే ఇహ ఈ జన్మకు పెళ్ళి కాదేమోనని నిశ్చయించుకొని అయిష్టంగానే వాళ్ళిస్తామన్న కట్నానికి ఒప్పుకొన్నట్టు మొహం పెట్టి పరిచయస్తులతో తనకు కట్నంమీద పెద్దగా మోజు లేదని వాళ్ళడక్కపోయినా చెప్పుకొని పద్ధి రోజులక్రితం అనుపమ మెళ్ళో తాళి కట్టాడు శ్రీకాంత్

కట్నం తీసుకొనే మగాణ్ణి పెళ్ళి చేసుకోనని అనుపమ ఎవరితోనూ అనలేదు సరికదా తన మనసులో కూడా ఎప్పుడూ ఆ ఊహకు తావివ్వలేదు, కన్నారు కాబట్టి పెళ్ళిచేసే బాద్యత తల్లిదండ్రులదే! అని అనుకొనే వాళ్ళలో ఆమెకూడా ఒకర్తె

అందుకే పెళ్ళికి ముందు కట్నం గురించి జరిగిన రాయబారా లామె దృష్టికి వచ్చినా ఇంటర్వ్యూకి ఎటెండ్ అయిన నిరుద్యోగి యువకుడు తన సామర్థ్యానికి పలితంగా ఉద్యోగం వస్తుందనే నమ్మకం కోల్పోయి తండ్రి ఏదో రకంగా అప్పో సప్పో చేసి తనకా ఉద్యోగం వచ్చేలా చూడగలిగితే అదే పదివేలని రోజూ గుబగుబలాడే గుండెలతో ఎపాయింట్‌మెంట్ ఆర్డర్ కోసం ఎదురు చూసినట్టుగా పెళ్ళి ముహూర్తం ఎప్పుడు పెట్టిస్తారోనని ఆలోచించడం ఓ దినచర్యగా మారింది అనుపమకు పెళ్ళి చూపులయిన మర్నాటినుంచీ

ఆ శుభ కార్యం కాస్తా జరిగాక పెళ్ళికి ఎరువు తెచ్చిన నగలు స్వంతదారులకు అందజేసి కన్నెతనపు కోరికలతో బర్తతో ప్రయాణమయింది ఊరికి చేరేవరకూ వివరిస్తూనే ఉన్నాడు శ్రీకాంత్ తన గొప్పదనం గురించి - అతడంటే వాళ్ళ ఆఫీసర్ కెంత ఇష్టమో, తోటి ఉద్యోగుల కెంత గౌరవమో క్రింది ఉద్యోగుల కెంత బయమో, ఇరుగు పొరుగుల కెంత ఆప్యాయతో!

అవన్నీ విన్నాక అనుపమ మనసు ఆనందంతో పరవళ్ళు తొక్కింది అతడికి బార్య కావడం కోసమే బహుశః ఇంతకుముందు జరిగిన పెళ్ళి చూపులు ఫలించి ఉండవని సంతోషపడింది గతంలో జరిగిన పెళ్ళిచూపులు ఫెయిల్ కావడానికి కారణం కట్నమేనని ఓ వైపు మనసు గుర్తు చేస్తున్నా

బర్తతో సహా ఇంటికి చేరిన అనుపమకు ఆ ఇంట్లో ఏ ప్రత్యేకతా కనబడకపోయినా ఇంటికి కావల్సిన హంగులు సమకూర్చడానికి తానెంత కష్టపడ్డాడో తనకాబోయే బార్య కోసం ఏ యే సౌకర్యాలు ఏర్పాటు చేశాడో భర్త వివరించాక అతడి సామర్థ్యంమీద అబిమానం కలిగి ఇల్లంతా తిరిగి చూసుకొంది తృప్తిగా

ఇంటి ఆవరణలో క్రమ పద్ధతిలో నాటబడిన పూల మొక్కలను చూపించి పువ్వులంటే నీ కిష్టమని నేనే వేశానివన్నీ! అన్న బర్త వైపు మురిపెంగా చూసిందే తప్ప, పెళ్ళికి ముందు తన మొహం చూడ్డం మినహా తనకు పువ్వులంటే ఇష్టమనే విషయాన్ని తెలుసుకోడానికి బర్త కెంత అవకాశం ఉందో ఆలోచించలేదామె ఆడమనసు

కొన్ని రోజులు గడిచాక వాళ్ళాఫీసులోని ఉద్యోగులందరూ ఒక ఉద్యోగికి ప్రమోషన్ వచ్చిన సందర్భంలో పార్టీ ఏర్పాటు చేసిన రోజు ఇంటి కొచ్చి గర్వంగా అన్నాడు శ్రీకాంత్ పెళ్ళికి ముందు ఇటువంటి పార్టీలు మిస్ అయ్యేవాణ్ణికాదు కానీ నువ్వొచ్చాక కూడా అటువంటి పార్టీల్లో పాల్గొని తెల్లవార్లూ తాగి తందనా లాడాలంటే ఎందుకో నీమీద ఉన్న ప్రేమ నన్ను నీ దగ్గరే గడపమంటోంది ఏదో పెళ్ళిగాకముందు అలా రాత్రీ పగలూ లేకుండా తిని తిరగడాన్ని కొంతవరకూ ఒప్పుకోవచ్చేమో కానీ మా కొలీగ్స్‌లో మరో రెండు మూడేళ్ళలో రిటైర్ అయ్యే వాళ్ళతో పాటు, నిన్నగాక మొన్న పెళ్ళయిన వెధవలు కూడా పెళ్ళాలిళ్ళ దగ్గర ఎదురు చూస్తుంటారన్న కనీసజ్ఞానం లేకుండా ప్రవర్తించడం నా కెందుకో నచ్చదు అనూ!

అనుపమ దృష్టిలో బర్త ఎంతో ఎత్తు ఎదిగిపోయాడు

మరో రోజు పక్కింటి నారాయణ పెళ్ళాన్ని కాపురానికి తీసుకొచ్చిన రోజే ఇల్లు పెళ్ళానికి వప్పజెప్పి ఆ రాత్రంతా ఆఫీస్‌లో పెండింగ్ ఫైల్స్ చూడడంలో గడపడాన్ని రసవత్తరంగా వర్ణించాడు. తనెప్పుడూ పని పెండింగ్ ఉంచడనీ, తను పని విషయంలో సిన్సియర్ కావడంవల్లే ఏ రోజూ ఆఫీసర్ తనని ఆఫీస్ టైమ్ దాటాక పని చేయమని ఆజ్ఞాపించడం కాదు కదా, కనీసం అభ్యర్థించను కూడా లేదని చెప్పాడు.

ఒంటరి మనస్తత్వం గల వాళ్ళకేమో గానీ, తాము పొందిన ఆనందాన్ని తమలోనే దాచుకోవడం సామాన్యులకు సాధ్యం కాదు కదా? అందుకే భర్త మాటల ద్వారా తను పొందుతున్న ఆనందాన్ని నారాయణ భార్యకుకూడా పంచితేనే గాని తను తట్టుకోవడం కష్టమనిపించి ప్రతి రోజూ తన బర్త గొప్పలు సుజాతకు చెప్పేది ఆమె తను అనుపమ ద్వారా విన్న మాటలు యదాతథంగా బర్తతో చెప్పడం అప్పట్నుంచీ ఓ అలవాటుగా మారింది సుజాతకు

బర్తతో మొదట్లో మామూలుగానే చెప్పినా తరువాత తర్వాత 'ఆ శ్రీకాంత్‌ను చూసైనా నేర్చుకోరాదూ పెళ్ళాన్నెలా ప్రేమించాలో? అనే బావం అంతర్లీనంగా వ్యక్తమయ్యేది పక్కింట్లోకి వాళ్ళు రాక ముందు తన బర్తలాంటి వ్యక్తి ఏ ఆడదానికైనా భర్తగా లబించడం కంటే అదృష్టమేముంది? అని అప్పట్లో బావించిన సుజాత మాటల్లో

బార్య చెప్పే సోది వినడం, బర్త విద్యుక్త ధర్మాల్లో ఒకటని గాడంగా నమ్మే నారాయణ క్రమంగా బార్య మాటలు సోది స్థాయి నుంచి దెప్పడం అనే స్థితికి చేరుకున్నామనిపించడంతో కొంచెం కలవరపడ్డాడు

సైన్సులో డిగ్రీ సంపాదించుకోవడం కోసం తను చదువుకున్న న్యూటన్ గమన సూత్రాల్లోని మూడో దాని ఉపయోగ మేమిటని అప్పట్లో మథనపడ్డ నారాయణకు దాని ఉపయోగాన్ని ఆచరణలో పెట్టే అవకాశం వచ్చింది

తత్ఫలితంగా మర్నాటినుంచీ కేవలం అనుపమ చెప్పే మాటలు విని తలూపడం తప్ప ఏమీ చేయని సుజాత తను చెప్పే మాటలు కూడా అనుపమ వినే రీతిలో సంబాషించడం ప్రారంబించింది

రోజూ తను చెప్పే మాటలు విని తలూపే సుజాత గత కొద్ది రోజులుగా తను చెప్పే విషయాలకు విరుద్ధమైన మాటలు చెప్తుండడంతో తట్టుకోలేక ఒక రోజున బర్తను అడిగింది అనుపమ మీ ఆఫీసర్‌కు మీరంటే ఇష్టం లేదటగా! అందుకే ఏమాత్రం బరువు బాద్యతల్లేని పెద్దగా తెలివి తేటలు చూపించే అవకాశం లేని సీట్లో మిమ్మల్ని పడేశాట్ట, అవునా?

శ్రీకాంత్ కిది షాక్! ఇన్నాళ్ళూ అతడికి యాక్ట్ చేయడం తప్ప కౌంటర్ యాక్షన్ ఎలా ఉంటుందో అనుభవంలోకి రాలేదు

అనుపమ అక్కడితో ఊరుకోకుండా పెళ్ళి గాక ముందు మీ ఆఫీస్‌లో ఓ అమ్మాయితో చనువుగా ఉండేవారట నిజమేనా?! అంది